# అడల్ట్స్ ఓన్లీ కథ



# మిస్సయిన మిస్సెస్

''ఇక నా వల్ల కాదు''

అంది ప్రేరణ మొగుడివైపు చూస్తూ.

''అదేంటి? కళ్ళలో కళ్ళు పెట్టి చూడు.. అంటూ పాట పాడావు.. పైగా మీ కళ్ళలో కళ్ళు పెట్టి మిమ్మల్నే చూస్తోండిపోవాలని వుందన్నావ్..'' చుబుకాన్ని అరచేతిలో పెట్టుకొని వున్న భార్య భంగిమని చూసి అలవోకగా వంగినప్పుడు కనిపించే ఆమె పై ఎదభాగాన్ని, తొలగిన పయ్యెద భాగాన్ని రోమాంచిత నేత్రంతో వీక్షిస్తూ అన్నాడు అనుదీప్.

''సారీ మగానుభావా...మాటల్లో స్పెల్లింగ్ మిస్టేక్...ఇంకెప్పుడూ మీతో పందెం కాయనుగాక కాయను..'' అంది భర్త దృష్టిని కిలికించిత నాసికతో వాసన పట్టేస్తూ.

అప్పుడు సమయం రాత్రి పన్నెండు గంటలు...వేళ..వెన్నెల వేళ..చలిగాడి డామినేషన్ పెరిగిపోయిన సమయాన...కరెంట్ బల్బును ఆర్పేసి, వెన్నెల బల్బును వేసేసి, పందిరి మంచమ్మీద, ఇద్దరే సేద తీరిన శృంగార ముహూర్తాన....

★ ★ ★

''అప్పుడే మన పెళ్ళయి ఆరేళ్ళయింది కదూ'' ఆమె నాభిమీద చూపుడు వేలితో సంతకం పెడుతూ అన్నాడు.


''అవునూ..మీరేం చేస్తున్నారు?'' అడిగింది మొగుడి చేష్టను ఎంజాయ్ చేస్తూనే.

''సిగ్నేచర్..సంతకం..సంతకం చేస్తున్నాను''

నవ్వి ''ఏమీ రాయకుండానే బ్లాంక్ పేపర్ మీద సంతకం చేసేయడమే...తప్పుకదూ..బ్లాంక్ పేపర్ మీద బ్లాంక్‌గా భార్య నాభి దగ్గర సంతకం చేయకూడదు..మోసాలు జరిగిపోతాయి'' విల్లులా వంగి..వెనక్కి పడుకొని అంది ప్రేరణ.

ఆమె చీరకొంగును తప్పించాడు. నాభిని చూస్తే అతనికి భూగోళమే కనిపించింది.

ఆమె చీరకొంగును పక్కన పెట్టి, ఆమె మెడ మీద వెచ్చటి ముద్దును పెట్టి, ఆమె హృదయ భాగమ్మీద పెదాలతో తేదీ వేసాడు.



''ఏం చేస్తున్నారు?'' అడిగింది కళ్ళు మూసుకొని ప్రేరణ.

''డైరీలో ఓ పేజీ...ఖాళీగా వుంది కదా..అను

ఎం. ఆర్. శకుంతల

శృంగార కథల పోటీలో బహుమతి అందుకున్న రచన

భవాల అక్షరాలను రాద్దామని..'' అతని తల కాస్త ఎడమవైపు జరిగింది.

''ఏం రాద్దామనుకుంటున్నారు?'' అడిగింది ప్రేరణ కళ్ళు తెరవకుండానే.

''నా మిస్సయిన మిసెస్ గురించి'' అన్నాడు అనుదీప్.

''మిస్సయిన మిసెస్సా?''

''యస్స్..మిస్సయిన మిసెస్సే ...అది వన్స్ అపానే టైమ్..''

''అంటే..మన పెళ్ళికి ముందా?'' అడిగింది ప్రేరణ. ఆమె మాటల్లో అనుమానం.

''అవును...కన్‌ఫెషన్ బాక్స్‌లోనూ, డైరీలోనూ అబద్దాలకు తావు లేదు కదా?'' ఆమె బ్లౌజు హుక్కును తన పంటితో తీసే ప్రయత్నం చేస్తూ అన్నాడు.

''ప్లీజ్ స్టాప్..రెడ్ సిగ్నల్ పడింది. మిస్సయిన ఎవరో మిస్ గురించి చెబుతూ ఈ మిసెస్ ఒంటిమీద పెదవుల రాతలు నిషిద్ధం..చేతుల డ్రైవింగూ బ్యాన్ చేయబడింది'' ఉక్రోషపడుతూ అంది.

''అబ్బ...చెప్పనీ..నీక్కాక ఎవరికి చెప్పాలి..'' ఆమె పెదవులను తన పెదవులతో మూస్తూ అన్నాడు.

కళ్ళు టపటప లాడిస్తూ ''చెప్పండి'' అంది.

★ ★ ★

''ఆ అమ్మాయి అంటే నాకిష్టం..ముద్దుగా, బొద్దుగా వుండేది..'' ఉపోద్ఘాతం మొదలెట్టాడు.

''నాకన్నా ముద్దుగా, బొద్దుగా వుండేదా?'' అతని జుట్టులోకి చేతులు పోనిచ్చి, కాసింత తన చేతుల్లోకి తీసుకొని అడిగింది.

''అబ్బ...'' అన్నాడు అనుదీప్.

''అబ్బ అనేంత అందంగా వుందా?''

''ఈ అబ్బ నా జుట్టు నీ చేతుల్లోకి వచ్చినందుకు కలిగిన నొప్పి..''

''చెప్పండి..మీ మిస్సయిన మిసెస్ గురించి'' కచ్చగా అంది.

''ఆడుతూ, పాడుతూ చెరువుల వెంట, పంట పొలాల వెంట తిరిగాం..గాలి పటాలు ఎగరేసాం, ఈతపళ్ళు, చిలక్కొట్టుళ్ళు...అబ్బో! ఆ థ్రిల్లే వేరు..'' చెప్పాడు అనుదీప్.



''నెక్స్‌ట్'' అంది ప్రేరణ.

''ఒకరికొకరం విడిపోకూడదని ప్రామిస్ చేసుకున్నాం''

''ఎలా చేసుకున్నారేంటి ప్రామిస్..ఆ'మిస్'తో'' కాసింత జెలసీగా అడిగింది.

''ముందు చేతిలో చేయి వేసి''

''ఆ తర్వాత కరెంట్ ప్లగ్‌లో వేలెట్టా?'' ఒళ్ళు మండిన ప్రేరణ రిటార్ట్.

''కాదు..నేల మీద ప్రామిస్..నిప్పు మీద ప్రామిస్..ఆకాశం మీద ప్రామిస్..''

''ప్రామిస్‌లు ఆపండి, ఇంకేం చేశారో చెప్పండి'' అతని తలను తన గుండెల మీదికి చేర్చుకొని అడిగింది.

''అబ్బ..నీ గుండె తిడుతోంది'' అంటూ ముద్దుగా చుంబించి... ''ఓసారి తను స్నానం చేస్తోంది''

''ఏం...రోజూ చేయదా? సంవత్సరానికో, పుష్కరానికో చేస్తుందా స్నానం...ఛీ...'' అంది ముక్కు మూసుకుంటూ ప్రేరణ.

''అంటే నేను ఓ రోజు సంఘటన చెప్పబోతున్నానన్నమాట..చెప్పనీ..''

''చెప్పండి..మిడ్‌నైట్ జాంగ్రీ స్టోరీ'' అంది ప్రేరణ.

''ఓ రోజు తను స్నానం చేస్తోంది..''

''మీరేం చేసారు? ఛాన్స్ దొరికిందని సందులోనుంచి లొట్టలు వేసుకుంటూ ఆ అమ్మాయిని చూసారా? నన్ను ముట్టకండి..అయిదు నిమిషాల వరకూ..''

''అయిదు నిమిషాలే..ఓ రెండు నిమిషాల వరకైతే ఓ.కె. అయినా ఇలా అయితే నా మిస్సయిన మిసెస్ గురించి చెప్పను'' అనుదీప్ ఆమె పొట్టమీద గీతలు గీస్తూ అన్నాడు.

''చెప్పండి..చెప్పేదేదో మహా గ్రంథమైనట్టు..పెద్ద గ్రంథసాంగులే..'' అంది రెండు చేతులతో అతన్ని చుట్టేస్తూ.

''అలా తను స్నానం చేస్తూంటే..అబ్బ..నా మనసంతా..''

''అదోలా..ఏదోలా..పైత్యం చేసినట్టు, వికారంగా అయిపోయిందా?''

''కాదు..విరహంతో కాలిపోయింది. ఆమ్లెట్ అయింది. లేకపోతే ఏంటి..నేను నా మిస్సయిన మిసెస్ గురించి చెబుతూంటే...మధ్యలో స్పీడ్‌బ్రేకర్ ఏంటి?''


''మిడ్‌నైట్ పెళ్ళాం ఒంటిమీద శృంగారకోటి

## నటుడ్ని పెళ్లాడనంటున్న కొయినా

హీరోయిన్లు హీరోలను పెళ్లి చేసుకోవడం చాలా సాధారణం. కొంత మంది సినిమా రంగానికి అసలు సంబంధం లేని వారినే వివాహమాడడం కూడా జరుగుతుంటుంది. ఈ రెండో కోవలోకి వస్తుంది కొయినా మిత్రా. తను గనక పెళ్లిచేసుకుంటే సినిమా నటుడ్ని మాత్రం పెళ్లాడనని కచ్చితంగా చెప్పేస్తోంది. నా భర్త పరాయి అమ్మాయిలతో చెట్టాపట్టాలేసుకుంటూ తిరిగే సీన్లు ఎంత సినిమా అయినా నేను చూడలేను అంటోంది. బాగానే వుంది! మరి ఆమె ఇప్పుడు కలిసి నటిస్తున్న హీరోల భార్యల సంగతేంటి?

## బరువు తగ్గిన ఎన్టీఆర్

**జూనియర్ ఎన్టీఆర్ లావుగా వుంటాడనే సంగతి అందరికీ తెలిసిందే! ఈమధ్య అయితే మరీ లావు అయిపోయాడు అనే టాక్ బాగా వినిపించడం ఎన్టీ ఆర్ చెవికి కూడా సోకినట్టుంది. అంతే! ఎలాగైనా కాస్త సన్నబడాలని ప్రయత్నించడం మొదలెట్టాడట. దాంతో ఇప్పుడాయన దాదాపు 8 కిలోల బరువు తగ్గాట్ట. కృష్ణవంశీ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటిస్తున్న 'రాకీ' సినిమాలో కొత్త ఎన్టీఆర్‌ని చూస్తామన్నమాట!**



రాస్తూ, ఫ్లాష్‌బ్యాక్‌లో ప్రియురాలి గురించి చెబుతారా? వచ్చే జన్మలో ఫస్ట్‌నైట్ రోజున పవర్‌కట్ అయి, ఉక్కపోసి అనుభవిస్తారు..ఇదేనా శాపం'' అంది ప్రేరణ.

''అలా తను స్నానం చేస్తోంటే..నేను కళ్ళార్పకుండా చూస్తోండి పోయేను''

''మరి ఆ మిస్సేం చేసింది..కిస్సు కూడా యివ్వలేదా?''

''నేను యిచ్చాను కిస్సు..నేనే స్వయంగా బట్టలు వేసాను..''

''ఛ.. ఛి... ఛీ... ఛొ... ఛే... బట్టలు కూడా వేసారా? అయినా మీకు విప్పడం తప్ప బట్టలు వేసే విద్య తెలియదే..''

''ఆ తర్వాత...నాకో గడియారం కానుకగా యిచ్చి...నా మనసంతా నువ్వే..అని చెప్పి ఎక్కడికో వెళ్ళిపోయింది. అలా ఆ మిస్ నాకు మిస్సెస్ కాకుండా తప్పిపోయింది.''

''అప్పుడు నేను మీకు దొరికిపోయాను కదూ..'' అంది ప్రేరణ.

''కాదు..నన్ను చుట్టుకుపోయావు..''

రెండు దేహాలు కథలోని సందేహాలను పక్కకు పెట్టి పెనవేసుకుపోతున్నాయి.

అతని కోరిక ఉష్ణమండలమైంది. ఆమె ఉఛ్వాస, నిశ్వాసాలు వేగవంతమయ్యాయి. అగ్గేదో రాజుకొని, కోరికలను కాల్చివేస్తుంటే, అనుభవాల మేఘాలు ఆవిరై, అనుభూతి వర్షాన్ని కురిపించింది.

అతను ఆమె శరీరాన్ని కాగితంగా మార్చి, చేతుల్ని కలంగా మార్చి, చేతల్ని అక్షరాలుగా రాస్తూ, అనుభవాల పేరాలు రాసి..అనుభూతి సంతకాన్ని చేస్తున్నాడు.

★ ★ ★

''మరి మీ మిస్సయిన మిసెస్ గురించి కంటిన్యూ చేయరేంటి?'' అడిగింది ప్రేరణ తెల్లవారు ఝామున అతని ఒడిలో సేదతీరాక.

''ఆమె మళ్ళీ కనిపించలేదు..అదే చివరిసారి చూడ్డం..ప్రతీ సంవత్సరం ఊరి చివరనున్న ఆంజనేయస్వామి గుడికి వెళ్ళి చూసొస్తూ వుంటాను''

''ఆంజనేయస్వామి గుడి దగ్గరకి ఎందుకొస్తుంది తను. స్వామివారు అసలే బ్రహ్మచారి. బృందావనంలో వెతికి చూడాల్సింది..''

''బృందావనంలోనా..అది నా యింటికి నేను పెట్టుకున్న ముద్దుపేరే..'' అన్నాడు ఆమె నడుం ఒంపు మీద గట్టిగా ముద్దుపెట్టుకుంటూ.

''మీ మిస్సయిన మిసెస్ గురించి తెలుసుకోవాలని లేదా?'' అడిగింది ప్రేరణ.

''ఇప్పుడా..ఎక్కడుండి వుంటుంది?'' అడిగాడు అనుదీప్.

''మొగుడి కౌగిలిలో..ఇలా..'' అంటూ అతని చెవి కొసని కొరికింది.

''సేమ్ బైట్...అదే కొరకడం..చిన్నప్పుడు నేను బట్టలు వేసినప్పుడు ఇలానే కొరికింది..'' అంటూ అనుమానంగా భార్య మొహంలోకి చూసాడు అనుదీప్.

''అవును. ఆరేళ్ళ వయసప్పుడు నా బట్టలు తొడిగారు. పదహారేళ్ళ వయసప్పుడు మిమ్మల్ని చూసాను. ఇరవయ్యేళ్ళ వయసులో నేనే మీ చిన్నప్పటి మిస్సయిన మిసెస్‌ని అని చెప్పకుండా పెళ్ళి చేసుకున్నాను'' చెప్పింది ప్రేరణ అతడ్ని మీదికి లాక్కొని.

'ఆ విషయం నీ గుండెల మధ్య వున్న పుట్టుమచ్చ చూసినప్పుడే తెలుసు..తెలిసే మిస్సయిన మిసెస్ కథ చెప్పానని..' ఆమెతో చెప్పలేదు అనుదీప్.

ప్రేరణ మాత్రం అలానే మొగుడి కళ్ళలోకి చూస్తూ వుండిపోయింది, మరోసారి సమాయత్తమయ్యే వరకూ...

☆

